

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



బుధవారం, 12 జూన్ 2024

# జనసేన శాసనసభాపక్ష నేతగా జనసేనాని



* రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి
* ప్రజలతో శెభాష్ అనిపించుకునేలా పాలన చేద్దాం
* ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు పూర్తి చేసేలా పాలన ఉండాలన్నదే ఆకాంక్ష
* అపార అనుభవం ఉన్న నాయకుల అవసరం రాష్ట్రానికి ఉంది
* ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా శ్రీ చంద్రబాబు పేరును ప్రతిపాదించిన శ్రీ పవన్ కళ్యాణ్
* ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన టీడీపీ, జనసేన, బీజేపీ శాసనసభ్యులు

శతఘ్ని న్యూస్: 'ఐదు కోట్ల మందికిపైగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మన మీద నమ్మకం పెట్టుకున్నారు. కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధిని మనమంతా సమష్టిగా ముందుకు తీసుకువెళ్లాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. విద్యా, వైద్యం, ఉపాధి, తాగు, సాగునీరు, శాంతి భద్రతలు... అన్నింటా బలంగా నిలబడతామని చెప్పి అధికారంలోకి వచ్చాం. మేనిఫెస్టోలో ఇచ్చిన మాటలన్నింటినీ ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది' అని జనసేన పార్టీ శాసనసభ పక్ష నాయకుడు, పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం విజయవాడ ఎ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఎన్డీయే కూటమి శాసనసభా పక్ష సమావేశంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రతిపాదించారు. టీడీపీ, జనసేన, బీజేపీ శాసనసభ్యులంతా ఆ ప్రతిపాదనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఇలాంటి ఛాలెంజింగ్ సమయంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకులు రాష్ట్రానికి కావాలి. నాలుగు దశాబ్దాల అనుభవం, అభివృద్ధి మీద అవగాహన, పెట్టుబడులు తెచ్చే సమర్థత, ప్రతిభ, విదేశాల్లో ఉండే నాయకుల్ని, వివిధ దేశాధినేతల దృష్టిని సైతం తెలుగు రాష్ట్రాల వైపు మళ్లించే సమర్థత ఉన్న శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం, అనుభవం అవసరం. అపారమైన అనుభవం మాత్రమే కాదు అయన ధైర్యశాలి కూడా. క్లెమోర్ మైన్స్ పేలి జీపు ఎగిరి కింద పడితే చొక్కా దులుపుకుని వచ్చి రాజకీయం చేసిన వ్యక్తి. సైబరాబాద్ ఉంది అంటే అది శ్రీ చంద్రబాబు నాయుడు గారి దార్శనికత. ఎన్డీఏ కూటమి తరపు నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా శ్రీ చంద్రబాబు నాయుడు గారి పేరును జనసేన పార్టీ పక్షాన బలపరుస్తున్నామన్నారు.






* మంచి రోజులు వస్తాయని ఆ రోజు చెప్పాను

శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఎంతో నలిగిపోయారు. జైల్లో ఆయన్ని చూశాను. శ్రీమతి భువనేశ్వరి గారి బాధను చూశాను. మీరు కన్నీరు పెట్టవద్దు, మంచి రోజులు వస్తాయని చెప్పాను. వచ్చాయి. మనస్ఫూర్తిగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. అద్భుతమైన పాలన ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు. విభజన జరిగినప్పటి నుంచి గత దశాబ్దకాలంలో రాష్ట్ర ప్రజలు ఎంతో నలిగిపోయారు. నలిగిపోతున్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఉన్న విపత్కర పరిస్థితులు తెలుసు. మనమంతా కలసికట్టుగా చేసిన కృషితో ఏన్డీఏ కూటమి అద్భుత మెజారిటీతో 164 శాసన సభ స్థానాలు దక్కించుకుంది. 21 పార్లమెంటు స్థానాలు గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ విజయం, జనసేన, టీడీపీ, బీజేపీతో కూడిన ఎన్డీఏ కూటమి సాధించిన విజయం దేశం మొత్తం స్ఫూర్తినిచ్చింది. ఇది ప్రతి ఒక్కరి విజయం. ఒక్క ఓటు చీలకుండా అలయెన్స్ ఎలా ఉండాలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కలిసి కట్టుగా చూపించారు. 2021 మార్చి 14న ఇప్పటం సభలో ఒకటే తెలిపాను. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని. అదే మాట మీద ఉన్నాం. నిలబడ్డాం. ఒడిదొడుకులు ఎదుర్కొన్నాం. తగ్గాం. నిలబడ్డాం. ప్రజల్లో నమ్మకాన్ని పెంచాం. అద్భుత మెజారిటీతో ఈ రోజు ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం'' అన్నారు.

## జనసేనానికి అభినందనలు తెలిపిన అళహరి సుధాకర్



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని మంగళగిరి పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ కలిసి శాలువాతో సన్మానించి వారికి అభినందనలు తెలిపడము జరిగింది. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లడుతూ మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని మంగళగిరి పార్టీ కార్యాలయంలో కలిసి వారు ఎన్.డి.ఏ ప్రభుత్వము ఏర్పాటులో ఓటు చీలనివ్వను అన్న రోజు నుండి అపర చాణక్యుడిగా వ్యూహము నాకు వదిలెయ్యండి అని ఆంధ్రప్రదేశ్ లో వైసిపి అరాచక పాలనను నుండి విముక్తి కలిగించడంలో ప్రముఖ పాత్ర పోషించి, వారు పిఠాపురం ఎమ్మెల్యేగా రికార్డు స్థాయి మెజారిటీతో విజయ దుందుభి మోగించి, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు 100% స్ట్రైక్ రేట్ తో విజయము సాధించినందుకు వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది అన్నారు. కావలి నియోజకవర్గములో పార్టీ గెలుపొందిన టిడిపి ఎమ్మెల్యే గురించి ఎలక్షన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాణ స్వీకారము అయిన తరువాత త్వరలో మళ్ళీ కలిసి కావలి బలోపేతానికి కృషి చేద్దామని తెలిపారని అన్నారు.

## ఆత్మకూరులో ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు





శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, జనసేన–టీడీపీ–బీజేపీ కూటమిల విజయోత్సవం, అదేవిధంగా జనసేనానికి మరియు జనసేన ఎమ్మెల్యేలు 21/21 మందికి, ఆత్మకూరు నియోజకవర్గం నుండి గెలుపొందిన ఆనం రామనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం అప్పారావుపాలెం గ్రామంలో "జనసేన విజయ ఢంకా" ఆత్మకూరు నియోజకవర్గ ఐటీ కో–ఆర్డినేటర్ అనిల్ కుమార్ పులిపాటి మరియు ఆత్మకూరు మండల అధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రవీణ్ ఆధ్వర్యంలో, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షుడు పవన్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాడి బాను కిరణ్, సీనియర్ నాయకులు ప్రసాద్, టౌన్ చిరంజీవి యువత అధ్యక్షుడు వంశీ, ఐటీ మెంబర్ అఖిల్, రాజా, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




# ప్రజలతో శెభాష్ అనిపించుకునేలా పాలన చేద్దాం

* ఈ విజయం ప్రతీకారం కోసం కాదు... అభివృద్ధి, సంక్షేమం కోసం
* ప్రణాళికబద్ధంగా నియోజకవర్గాల సమస్యలను పరిష్కరిద్దాం
* ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి
* వ్యక్తిగత విమర్శలు పూర్తిగా నిరోధించాలి
* జనసేన పార్టీ శాసనసభ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్




శతఘ్ని న్యూస్: 'ప్రజలు అందించిన ఈ ఘన విజయం కక్ష సాధింపు రాజకీయాల కోసం కాదు. పగ, ప్రతీకారాలు తీర్చుకోవడానికి అంతకంటే కాదు. వారు మనల్ని మనస్ఫూర్తిగా నమ్మి అఖండ విజయాన్ని అందించారంటే వారికి అత్యుత్తమ పాలన ఇవ్వాలని చెప్పడమే. నేను ఎప్పుడూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని తప్పి ప్రవర్తించలేదు. గత ప్రభుత్వానికి ఇది అర్థం కాలేదు. ఇప్పుడు అధికారంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిస్థాయిలో పరిరక్షించే బాధ్యతను తీసుకుంటామ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. మంగళవారం ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ శాసనసభ పక్ష మొదటి సమావేశం జరిగింది. జనసేన శాసనసభ పక్ష నాయకుడుగా శ్రీ పవన్ కళ్యాణ్ గారిని పార్టీ తరఫున ఎన్నికైన ఎమ్మెల్యేలు అంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదట శ్రీ పవన్ కళ్యాణ్ గారి పేరును పార్టీ పీఏసీ ఛైర్మన్, తెనాలి ఎమ్మెల్యే శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ప్రతిపాదించగా... సభ్యులంతా ఏకగ్రీవంగా బలపరిచారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "జనసేన పార్టీ విలువలను, స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడంలో పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలంతా పని చేయాలి. పగలు, ప్రతీకారాలకు సమయం కాదు. దీనిని శ్రేణులకు కూడా అర్థమయ్యేలా నాయకులు తెలియజెప్పాలి.

*** ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి**

ప్రజలు జనసేన పార్టీని నమ్మి పెద్ద బాధ్యతను ఇచ్చారు. దానిని సక్రమంగా నిర్వర్తించాలి. ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి. నాతో సహా పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలంతా దానిని బాధ్యతగా తీసుకుందాం. భారతదేశంలో ఎవరూ రాజకీయ పార్టీలను దశాబ్దంపాటు ఏ అధికారం లేకుండా నడిపిన దాఖలాలు లేవు. జనసేన పార్టీ ప్రయాణం ప్రజల ప్రేమ, అభిమానం, నమ్మకం అనే ఇంధనంతోనే నడించింది. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు చాలా మంది జాతీయ స్థాయి నాయకులు– ఇంతకాలం పాటు ఏ అధికారం లేకుండా పార్టీని ఎలా నడిపారని అడుగుతున్నారు. ఇది పూర్తిస్థాయిలో జన సైనికులు, వీర మహిళలు సాధించిన విజయం. వారి నమ్మకాన్ని మరింత నిలబెట్టుకునేలా ఇకముందు కూడా మన ప్రయాణం ఉండాలి.

*** నియోజకవర్గాల్లో ప్రాధాన్య అంశాలను గుర్తించండి**

పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలంతా మొదట నియోజకవర్గంలో కీలకమైన సమస్యలు, ప్రజల ఇబ్బందులు పడుతున్న విషయాలను గుర్తించాలి. ఏవి మొదట ప్రాధాన్య అంశాలో తెలుసుకోండి. వాటిని తీర్చేందుకు ప్రాధాన్యం ఇద్దాం. ఒక వేళ కేంద్రంతో ముడిపడిన అంశాలు ఉంటే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి పూర్తయ్యేలా చొరవ తీసుకుందాం. పార్టీ తరఫున కూడా ప్రత్యేక కమిటీగా ఏర్పడి ప్రజల సమస్యలు తీర్చేందుకు సమన్వయం చేసుకుందాం. 2019 తర్వాత ప్రజలు అప్పటి ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అనే ఆవేదనతో 2024లో మనకు గొప్ప విజయాన్ని అందించారు. వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని మరింత పెంచుకునేలా పనిచేయడం మనముందున్న బాధ్యత. పాలకొండ వెళ్లినప్పుడు అక్కడ పంట పొలాల్లోకి ఏనుగులు చొరబడి పంటలను నాశనం చేస్తున్నాయని చెప్పారు. అలాగే రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా తక్కువ నిధులు వెచ్చిస్తే పూర్తయ్యేవి ఉన్నాయి. అలాంటి సమస్యలను వెంటనే తీర్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఈ ఎన్నికల్లో విద్య, వైద్యం, ఉపాధి, భద్రత, సాగు, తాగు నీరు కల్పిస్తామని ప్రజలకు పూర్తి స్థాయిలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాం. దానికి మన పార్టీ ఎమ్మెల్యేలు కట్టుబడి పని చేయాలి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో శాంతి భద్రతలు అంతంత మాత్రంగానే ఉండేవి. ప్రజల భద్రతకు కూటమి ప్రభుత్వంలో పూర్తి స్థాయి భరోసా ఉంటుంది. రాజకీయాల్లో కొత్త తరం వచ్చి ఓటు వేసింది. యువతరం మనల్ని బలంగా నమ్మింది. ఎంతో నమ్మకంగా ఓటు వేసిన వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయకపోతే అంతే బలంగా నిలదీస్తారని గుర్తు పెట్టుకోండి. ప్రజలు కోపంతో ఒక్కోసారి మాట మాట్లాడినా దానిని వేరుగా తీసుకోవద్దు. వారి ఆగ్రహానికి కారణాలు ఏంటో వెతకండి. వాటిని పరిష్కరించేలా పనిచేయండి.

*** విమర్శలు సహేతుకంగా ఉండాలి**

ప్రజాస్వామ్యంలో విమర్శలు సహేతుకంగా ఉండాలి. వ్యక్తిగతంగా అసలు మాట్లాడకండి. ఇతర రాజకీయ పార్టీల నేతలు వ్యక్తిగతంగా మాట్లాడినా.. దానిని మనం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొందాం. అంతేకానీ ఎదుటివారు మాట్లాడారని ఎట్టి పరిస్థితుల్లో పరిధి దాటి మాట్లాడొద్దు. వ్యక్తిగతంగా అసలు వెళ్లొద్దు. సమయపాలన పూర్తిస్థాయిలో పాటించాలి. ఓ ప్రణాళిక ప్రకారం పాలన ఉండాలి. పార్టీ పరిధి మేరకు కచ్చితంగా పనిచేయాలి. ఏ పాలసీ మీద అయినా అంతా కలిసి ఉమ్మడిగా కూర్చొని మాట్లాడుకొని నిర్ణయం తీసుకుందాం. ఐదేళ్ల పాలనకు ఓ ప్రణాళిక అనుసరించి ముందుకు వెళ్లాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. ఎన్డీఏ పక్ష పార్టీలతో స్నేహంగా మెలగాలి. కలుపుగోలుగా క్షేత్రస్థాయిలోనూ అన్ని పార్టీలను కలుపుకొని వెళ్లాలి. ఇదే స్ఫూర్తిని ఐదేళ్లు కొనసాగించి ప్రజల మన్ననలు పొందేలా పని చేస్తారని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.

*** శ్రీ పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధి... రాష్ట్రం కోసం తపించిన విధానం మనల్ని గెలిపించాయి: శ్రీ నాదెండ్ల మనోహర్**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, తెనాలి ఎమ్మెల్యే శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "చారిత్రక విజయం అందుకున్న ఈ తరుణంలో మొదటి శాసనసభ పక్ష సమావేశం జరుపుకోవడం ఆనందంగా ఉంది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు చిత్తశుద్ధి... రాష్ట్రం కోసం తపించిన విధానం మనల్ని గెలిపించాయి. ఇంతటి గొప్ప విజయం అందుకున్న సమయంలో అంతే గర్వంతో అధ్యక్షులవారి నిర్ణయంలో ఆయనకు అండగా నిలబడాలి. ప్రజలు మన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంతే చిత్తశుద్ధిగా పని చేయాలి. ఈ శుభతరుణంలో పార్టీ శాసనసభ పక్ష నాయకుడిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఎన్నుకోవడం ఎంతో ఆనందం కలిగిస్తోంది" అన్నారు.




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

బుధవారం, 12 జూన్ 2024


# కెనడాలో జనసేన ఎన్నికల విజయోత్సవాలు





శతఘ్ని న్యూస్: కెనడా, వాంకోవర్ 2024 జూన్ 8న, వాంకోవర్ నగరంలో జనసేన పార్టీ విజయం ఉత్సాహంగా జరుపుకున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 21 ఎమ్మెల్యే మరియు 2 ఎంపీ స్థానాలను 100% విజయంతో గెలవడాన్ని ఆనందంగా జరుపుకున్నారు. వాంకోవర్ జనసేన పార్టీ సభ్యులు మరియు కమ్యూనిటీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాంకోవర్లో ఎన్డీయే కూటమి సభ్యులైన టిడిపి మరియు బిజెపి నాయకులు కూడా ఈ వేడుకలో పాల్గొని కూటమి విజయాన్ని ప్రశంసించారు. కెనడాలోని వివిధ ప్రాంతాలలో జనసేన విజయోత్సవాలు జరిగాయి. వారు "జై జనసేన! జై పవన్ కళ్యాణ్!" అంటూ నినదించారు.

శశాంక వాంకోవర్ ఏరియా తెలుగు అసోసియేషన్ (వాటా) కార్యక్రమాల నిర్వహణలో భాగస్వామ్యమై ఉన్న, తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఆంధ్ర ఎన్నికల విశ్లేషణలో, ప్రతిపక్షాన్ని ఐక్యంగా ఉంచడం మరియు ఉచితాల కంటే మొత్తం అభివృద్ధి ప్రధానమైనదని తెలియజేసిన తీరు, ఒక మంచి కేస్ స్టడీగా ఉపయోగపడవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘన విజయానికి ఆయన అందరికి ధన్యవాదాలు తెలిపారు. మరియు మీరు వాటా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుకుంటున్నారు. ఆంధ్రలో కూటమి చేసినట్లుగా, మనమూ కలిసి కెనడాలో గొప్ప విషయాలు చేయగలమని అన్నారు.

లక్ష్మీ నారాయణ దేవాలయ సెక్రటరీ వినయ్ శర్మ ప్రతి సభ్యుడిని, మోడీ జీ మూడవ సారి ప్రధాని కావడానికి మార్గం సుగమం చేసినందుకు ప్రశంసించారు. కెనడాలో 27 సంవత్సరాలు గడచిన తర్వాత కూడా, ఆయన ఇంకా భారతదేశ ఐక్యతను కోరుకుంటున్నారు మరియు తన స్వదేశం గురించి కలలు కనడం కొనసాగిస్తున్నారు. మనం భారతదేశంలో మరియు విదేశాలలో ఐక్యంగా ఉన్నంత వరకు మనను ఎవ్వరూ విభజించలేరని ఆయన పేర్కొన్నారు. మోడీ గొప్ప విజయానికి తోడ్పడిన జనసేన మరియు టిడిపి కార్యకర్తలు, వారి కుటుంబాలకు ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు.

అమృత్ పాల్ సింగ్ ఢోట్ (ఎమ్మెల్యే అభ్యర్థి డెల్టా-ఉత్తర, బిసి యునైటెడ్ పార్టీ) జనసేన, టిడిపి, బిజెపి పార్టీలను ఐక్యం చేసినందుకు పవన్ కళ్యాణ్ ని ప్రశంసించారు, ఇది ఆంధ్ర ఎన్నికల్లో విజయాన్ని తీసుకువచ్చింది. మోడీ గారి నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదగడాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆయన జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎన్నికైన సభ్యులు మరియు ప్రముఖులు వీడియో కాల్ల ద్వారా తమ శుభాకాంక్షలు మరియు ఆనందాన్ని ప్రేక్షకులతో పంచుకున్నారు. యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శుభాకాంక్షలు మరియు ఆనందాన్ని తెలిపారు. ఐటి చైర్మన్ శ్రీనివాస్ మీరియాల మాట్లాడుతూ, జనసేన యొక్క స్వరం మరియు విధానాలను ప్రచారం చేయడానికి కెనడా జనసేన బృందం అందించిన వీడియో ఎడిటింగ్ శిక్షణ ఎంతగానో సహాయపడిందని పేర్కొన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి కిరణ్ కుమార్ ఎన్నికలలో అందరూ ఎన్ఆర్ఐలు కష్టం మరియు మద్దతును గుర్తించారు. ఏపీ ప్రజలు ఇచ్చిన భారీ మెజారిటీ ఒక బాధ్యత అని, తదుపరి ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేయడంపై దృష్టి సారించడానికి మరియు ఈ ప్రయత్నానికి నిరంతర సహకారం అందించడానికి ప్రోత్సహించారు.

రాఘవేంద్ర ముడుంబా పవన్ కళ్యాణ్ ని అనుకరించిన తీరు అందరిని ఆకట్టుకున్నది. జనసేనాని కటౌట్ తో ఫోటో సెషన్, పవన్ కళ్యాణ్ మన మధ్య ఉన్న భావన కలిగించింది. జనసేన వీర మహిళలు కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకల్లో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఆహా రెస్టారెంట్ నుండి వచ్చిన విందు భోజనంతో సభ ముగిసింది

ఈ కార్యక్రమాన్ని సురేష్ యేనుగ, బాల గుద్దేటి, జనార్ధన్ గోన, ఈశ్వర్ చంద్ర సాగర్ నేడునూరి, హరికృష్ణ దాసరి అనే స్వచ్ఛంద సేవకులు నిర్వహించారు. ముఖ్య స్పాన్సర్లలో సుందరపు వెంకట వర్ధన్ (సెవెన్ హిల్స్ డ్రైవింగ్ అకాడమీ), రవి వెన్న (పర్సనల్ రియల్ ఎస్టేట్ కార్పొరేషన్) ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డారు.

ఈ మొత్తం కార్యక్రమంలో వారి మద్దతు కోసం సందీప్ మొక్కరాల మరియు కార్తికేయ పగడాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సుజన చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన అమ్మిశెట్టి వాసు



శతఘ్ని న్యూస్: విజయవాడ, ఎన్డీఏ కూటమి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజన చౌదరి)ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అమ్మిశెట్టి వాసుని మర్యాదపూర్వకంగా కలిసిన వీరిశెట్టి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: విజయవాడ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త అమ్మిశెట్టి వాసుని శతఘ్ని న్యూస్ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు మంగళవారం అమ్మిశెట్టి వాసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించడం జరిగింది.

## నగరపాలక సంస్థ అవినీతిపై ఏసీబీ విచారణ కోరతాం: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, వైసీపీ అరాచకాలకు, దుర్మార్గపు పాలనకు ప్రజలు ఘోరీ కట్టినా గుంటూరు నగరపాలక సంస్థ వైసీపీ కార్పొరేటర్లు మాత్రం తాము ఇంకా అధికారంలో ఉన్నామన్న భ్రమలో ఉన్నారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వైసీపీ కార్పొరేటర్లు, ముఖ్యనేతలు అధికారులను అడ్డం పెట్టుకొని చిరు వ్యాపారులపై బెదిరింపులకు దిగటంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత మూడేళ్ళుగా కార్పోరేషన్లో జరిగిన అవినీతి, అక్రమాలపై ఏసీబీ విచారణ కోరనున్నట్లు తెలిపారు. కొన్నేళ్లుగా అవినీతి సొమ్ముకి అలవాటు పడ్డ కొంతమంది వైసీపీ నేతలకు ప్రజలు ఛీ కొట్టినా ఇంకా సిగ్గురాలేదని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ కార్పొరేటర్లు, ముఖ్యనేతలు ప్రజల్ని రాబందుల కన్నా ఘోరంగా పీక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకి జవాబుదారీగా ఉండాల్సిన కొంతమంది అధికారులు వైసీపీ నేతలకు బానిసలుగా మారటం సిగ్గుచేటన్నారు. వైసీపీ నేతల మాటలు వింటే అధికారులకు శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదని హెచ్చరించారు. అధికారులు కానీ వైసీపీ నేతలు కానీ ఎవరన్నా లంచం అడిగినా బెదిరింపులకు పాల్పడినా కూటమి నేతల దృష్టికి తీసుకురావాలని ప్రజల్ని కోరారు. కూటమి శాసనసభ్యుల ఆధ్వర్యంలో కొన్ని రోజుల్లో కార్పోరేషన్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన జరగనుందన్నారు. అవినీతి, అక్రమాలు లేని పరిపాలన, మౌలిక సదుపాయాల రూపకల్పన కూటమి లక్ష్యమని ఆళ్ళ హరి అన్నారు. విలేకరుల సమావేశంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, రఫీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం






## శరవేగంగా ప్రమాణ స్వీకార ఏర్పాట్లు





శతఘ్ని న్యూస్: గన్నవరం నియోజకవర్గం, కేసరపల్లిలో జరగబోతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు గన్నవరం గుడివాడ నియోజకవర్గాల పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు, దామరచర్ల సత్య, శాసనమండలి సభ్యులు రాజు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వద్రాణం హరిబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అద్భుతమైన తీర్పు అభినందనీయం అన్నారు. నేడు ప్రమాణ స్వీకారానికి అధికారులు చేయుచున్న ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొననున్నారని అన్నారు. నిన్నటి నుండి రాజధాని రూపురేఖలు కూడా మారిపోతున్నాయని, దాని కోసం అధికారులు కసరత్తులు చేయటం శుభపరిణామం అని తెలియజేశారు. రాక్షస పాలన అంతమొందించి శ్రీరాముని పరిపాలన తోటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణయుగం కాబోతుందని తెలిపారు. రానున్న రోజుల్లో చంద్రన్న పరిపాలన,పవనన్న సహకారం, మోడి సూచనలతో మన రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిపిస్తారని మనసా వాచా కర్మణా నేను కోరుకుంటున్నానని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరై గౌరవనీయులైన నాయకులకు ఘనస్వాగతం పలికేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సూర్యం, గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తోట మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనానిని మర్యాదపూర్వకంగా కలిసిన కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని మరియు జనసేన ఎమ్మెల్యేలను అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## జనసేనానిని మర్యాదపూర్వకంగా కలిసిన సందు పవన్



శతఘ్ని న్యూస్: మంగళగిరి, కూటమి అఖండ విజయం తరువాత, ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ముగించుకుని మంగళగిరి చేరుకున్న మనందరి అధినేత పవన్ కళ్యాణ్ ని గుడివాడ జనసేన నాయకులు సందు పవన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి జాతర మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీషా



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, అడ్డతీగల గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. డప్పు వాయిద్యాలు, గరగలు, బుట్టబొమ్మల కోలాహలం మధ్య అమ్మవారి ఉయ్యాల రాటలు భక్తులు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆలయానికి చేరుకున్నాయి. రంపచోడవరం తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి తన భర్త విజయభాస్కర్, జనసేన పార్టీ అడ్డతీగల నాయకుడు కుప్పాల జయరాం, పొడుగు సాయి, బాబి, కట్ట ప్రసాద్, వెంకటేష్, వెంకన్న బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి సోమాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి సోమాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## టిడిపి-జనసేన ప్రమాణ స్వీకారానికి కళ్యాణదుర్గం జనసేన



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, టిడిపి-జనసేన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంగళవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ తరఫున విజయవాడ సమీపంలోని కేసరపల్లికి కళ్యాణదుర్గం జనసేన పార్టీ నుండి కళ్యాణదుర్గం జనసేన నాయకులు బయలుదేరడం జరిగింది.

## ఐరాల తాసిల్దార్ కి జనసేన వినతి



శతఘ్ని న్యూస్: ఐరాల మండలం తాసిల్దార్ ని కలిసి కాణిపాకం పంచాయతీ అగరాంపల్లి హైస్కూలుకు చెందిన స్థలం సర్వే నంబర్ 363 మరియు 362 మరియు 130 లో రెండు ఎకరాల 47 సెంట్లను 2-7-1976 సంవత్సరం మోహన్ రెడ్డి తండ్రి రఘునాథ్ రెడ్డి హైస్కూల్ కి రిజిస్టర్ చేసి ఇవ్వడం జరిగింది. కానీ తండ్రిగారైన రఘునాథ్ రెడ్డి ఆశయాలను మరిచి కుమారుడైన మోహన్ రెడ్డి ఈ స్థలంపై కన్నుబడి ఈ స్థలములో కొంత భాగమును కబ్జా చేయాలని ఆలోచనతో ఈ స్థలమునకు సంబంధించిన పత్రములను తనకు ఉన్న పలుకుబడి మరియు పదవిని అడ్డం పెట్టుకుని మరియు డబ్బుతో తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్నారు. మరియు నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం అయినది దీనిపై కలెక్టర్ కి ఐరాల మండలం ఎమ్మార్వోకి హైస్కూల్ హెచ్ఎంకి ఎంఈఓకి గతంలో గ్రామస్తులు ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా నిర్మాణం చేస్తున్నడంతో ఈరోజు ఐరాల మండలం తాసిల్దార్ కి పనులను ఆపమని అధికారులు రికార్డులను పరిశీలించి నిర్ణయం తీసుకున్న తర్వాత పనులు చేయమని అంతవరకు పనులను ఆపి కబ్జా చేయకుండా ఆపవలసినదిగా జనసేన పార్టీ నాయకులు రాజ్ కుమార్ మరియు ఐరాల మండలం బిజెపి నాయకులు కుమార్ ఫిర్యాదు చేయడం జరిగింది.

## అలజంగి నానికి అండగా వీరఘట్టం ఆటో యూనియన్



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రస్తుతం మన్యం జిల్లాకి సంబందించిన వీరఘట్టం మండలం హుస్సేన్ పురంకి చెందిన అలజంగి నాని తల్లి పార్వతమ్మ చిన్నబ్బాయి నాని ఆటో డ్రైవర్ గా తన వృత్తి చేస్తుండగా అనుకోకుండా తన ఆటోని లారీ ఆక్సిడెంట్ జరగడం వలన్ ప్రస్తుతం విజయనగరం మెడికవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు తన కాలుకి దెబ్బ రెండు చేతులు ఘోరంగా దెబ్బతిన్నాయి చేతికి గాయం అవడతో వారు చాలా పేద వారు కావడంతో హాస్పిటల్ బిల్లు పే చెయ్యడం కష్టంగా ఉంది కనుక మానవత్వ దృక్పధంతో అలోచించి వారి కుటుంబానికి మీ వంతు సహాయ సహకారం అందిస్తారని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సమన్వయ కర్త జనసేన జాని అన్నారు. అలజంగి నానికి వీరఘట్టం అంబేద్కర్ సెంటర్ కోటదుర్గా ఆటో యూనియన్ స్టాండ్ విజయనగరం తిరుమల మెడికవర్ హాస్పిటల్ దగ్గరికి వెళ్ళి ప్రస్తుతానికి ఆటో యూనియన్ టీమ్ తరుపున రూపాయలు 10,000/- ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. వారికి నాని కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## మానవత్వానికి మారు పేరుగా నిలిచిన జె.ఎస్ భరత్



శతఘ్ని న్యూస్: ఉప్పల్ నియోజకవర్గ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు జిడ్డు సీతారామచంద్ర మూర్తి మంగళవారం మరణించడం జరిగింది. వారి కుమారుడు జె.ఎస్ భరత్ వారి కళ్ళను చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా దానం చేయడం జరిగింది. అంతటి బాధలోను అలాంటి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, జనసేన పార్టీ తరపున వారి కుటుంబానికి ఉప్పల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నిహారిక నాయుడు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 12 జూన్ 2024





